# ఇదేనా బాపు కలల భారతం !

పల్లవి : బాపూ ! నీ రక్తంతో తడిసిన ఈ నేల
బాపూ నీ రక్తంతో తడిసిన ఈ నేల
శాంతిని కోల్పోయింది సంఘర్షణ పడుతున్నది
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: మంచి మంచి చట్టాలు ఎన్ని చేసినా
ఆ చట్టాలకు చుట్టాలు అమలు చేతురా ..మంచి..
చట్టాల అమలుకు నిధులెన్ని వెచ్చించినా
అచేతన జనుల చూసి చైతన్యం వెక్కిరించె
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: పేదరికం తొలగింపను పథకాలు పెట్టినా
కమీషన్ల మాటున కనుమరుగయ్యే పేదరికం ..పేద..
విజ్ఞాన శాస్త్రాలు వెలిగింపను చూసినా
మూఢ నమ్మకాలే మరి ఇంధనంగా నిలిచాయి
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: నాయకుల మాటలన్నీ గాలిలోన మేడలే
ఆచరణకు నోచుకోని నీటి మీద రాతలే ..నాయ..
విద్య లేని ప్రజల జేసి ఓట్ల ఆటలాడుతున్నరు
ఓట్ల కొరకు ప్రజల మీద నోట్ల మాయ చేస్త ఉన్నరు
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: ఉద్యోగులు తమ బాధ్యత నిర్వహింప లేకున్నరు
లంచాల మత్తులోన నిత్యం ఊరేగుతున్నరు ..ఉద్యోగులు..
సమాచార హక్కు అంటూ చైతన్యం రగిలించిన
స.హ.కార్యకర్త లకు చావే కద బహుమతి
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

చరణం: రాజు మాట లేదు లేదు మంత్రి మాట అసలు లేదు
సేనాపతి మంత్రాంగం చేవగల్ల వైద్యమాయె ..రాజు..
విద్య లేదు పేదోళ్ళకు గద్దె లేదు గరీబుకీ
విద్యా వ్యాపారులే మరి రాజ్యాలను ఏలుతున్నరు
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: పేపర్ లెస్ ప్రభుత్వాల రాతలన్నీ కాగితానే
ఈ – పాలన అంటుంటరు ఏ పాలన చేస్తుంటరో ..పేపర్..
కోట్ల కోట్ల విలువ జేసే సహజ సంపదలు దోచి
బంగారు ఊయలల్లో ఊగుతున్న ఘనులైతిరి
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

చరణం: అర్థరాత్రి ఆడపిల్లను దర్జాగ తిరగమంత్రి
పట్టపగలు పసిపిల్లల బతుకులన్నీ మోసపోయె ..అర్థ..
మంచితనము ఇంక లేదు మానవత్వమసలు లేదు
రూక కోసం పీకలెన్నో కోసి కోసి చంపుతున్నరు
భారతం ...... భారతం అవినీతి భారతం ..బాపూ..

ignitephysics.weebly.com

పల్లవి: బాపూ ! నీ దయ చూపి దేశాన్ని రక్షించు
బాపూ ! నీ మార్గంలో భరతావని నడిపించు ..బాపూ!..
బాపూ నీ బాటలోన జనులంతా నడవాలి
బాపూ ! నువు కలలు గన్న భారతదేశం చూడాలి
బాపూ ! నువు కలలు గన్న భారతదేశం చూడాలి
భారతదేశం చూడాలి

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com